నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 09 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీఆర్‌జీఎస్) కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ సూర్యతేజ ఆకాంక్షించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్‌లో ఉదయం 10.00 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో తమ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని తెలియజేశారు.

## ఘనంగా చవితి ఉత్సవాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో వినాయక చవితి పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని 12 పంచాయతీల్లోని గ్రామ గ్రామన వీది విదుల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. మండపాలను తాజా పూలతో, విద్యుత్ ధీపాలలతో చక్కగా అందంగా అలంకరించారు. వినాయకునిభక్తి పాటలతో ఉత్సాహంగా ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించారు. నింజ మూరుప్రధాన రహదారుల్లో పలుచోట్ల నినాయకుని విగ్రహలు ఏర్పాటు చేశారు. గోనుగుంట రామయ్య కళ్యాణ మండపంలో మొక్క జొన్న పొత్తులతో ఏర్పాటు చేసిన వినాయకస్వామి విశేషంగా ఆకర్షించింది. వర్ణ బేదాలు లేకుండా చవితిని ఘనంగా చేసుకున్నారు.

### గాయత్రి జువెలరీ షాపులో జరిగిన..

## ఛోరీ కేసును 24 గంటల్లో చేదింపు

- సీతారామపురానికి చెందిన అన్నదమ్ములే నిందితులు
- రూ.57లక్షల సొత్తు స్వాధీనం
- జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ వెల్లడి
- కందుకూరు పోలీసులను అభినందించి ఎస్పీ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని కందుకూరులో గాయత్రి జువెలరీ షాపులో జరిగిన చోరీ కేసును 24 గంటల్లో కందుకూరు పోలీసులు చేదించారు. సీతారాం పురానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.57 లక్షలు విలువచేసే బంగారం, నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ తెలిపారు. ఆదివారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొంగతనానికి సంబంధించిన వివరాలను



వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడి చదువు మానేసి చిన్న చిన్న దొంగతనాలు నుంచి పెద్ద దొంగతనంలో చేసే స్థాయికి ఎదిగారని, జువెలరీ షాపులో చేసిన చోరీ సొత్తును విజయవాడలో అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా తమ సిబ్బంది అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. సీతారామపురంకు చెందిన మైనర్, మిరప్పల్లి బాలనారాయణ అనే ఇద్దరు అన్నదమ్ములు చోరీలకు పాల్పడుతున్నారన్నారు. వీరిపై ఒంగోలు, కనిగిరి, టంగుటూరు ప్రాంతాల్లో కేసులు ఉన్నాయన్నారు. జువెలరీ షాపులో చోరీ చేసిన ముందు రోజు టంగుటూరులో దొంగతనానికి పాల్పడ్డారన్నారు. కందుకూరు డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దొంగలపై నిఘా ఉంచి చాకచక్కంగా అరెస్ట్ చేయడం జరిగింది అన్నారు. వారి వద్ద నుంచి రూ.57 లక్షలు విలువ చేసే 760 గ్రాముల బంగారు ఆభరణాలతోపాటు 3.18లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. జువెలరీ చోరీ కేసును సీసీ పుట్టేజీ ఆధారంగానే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వ్యాపారస్తులు వారి షాపులు వద్ద సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా అనుమాన స్పదంగా సంచరిస్తుంటే తక్షణ సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. చోరీ సొత్తును స్వాధీనం పరుచుకోవడంలో ప్రతి కనబరిచిన సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారికి రివార్డులను అందజేశారు. విలేకరుల సమావేశంలో కందుకూరు డీఎస్పీ శ్రీనివాస్, సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ మహేంద్ర నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

### విఘ్నేశ్వరుడు ఆశీస్సులతో..

## ప్రజలు సుఖంగా జీవించాలి

- ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** శివాజీ సెంటర్ మిత్ర మండలి ట్రంక్ రోడ్డు నెల్లూరు శివాజీ సెంటర్ మిత్ర మండలి ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ఏబీవీపీ పూర్వ విద్యార్థులు గత 40 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు ఈ సంవ త్సరం ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశాంతమ్మ దంపతులు అతిపెద్ద గణ నాథ విగ్రహాన్ని ఆవిష్కరించి తూర్పు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్,

-మిగతా 2లో

## ఘనంగా డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ వార్షికోత్సవం

- సేవలను కొనియాడిన జిల్లా కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నిరుపేద ప్రజలకు న్యూరాలజీ వైద్య సేవలను ఉచితంగా అందజేస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని, 12వ పడిలోకి అడుగుపెట్టింది. ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ బింధు మీనన్ ఆధ్వర్యంలో నిర్విగ్నంగా వైద్య సేవలు కొనసాగుతున్నాయి. 12వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా

-మిగతా 2లో

### కులమతాలకతీతంగా..

## అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసుకోండి

- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్‌లో పార్కు అభివృద్ధి పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు శంకుస్థాపన చేశారు. గాంధీనగర్ చుట్టుపక్కల వందల కుటుంబాలకు ఈ పార్క్ ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తుంది 45 రోజుల్లో ఈ పార్కును పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని,

-మిగతా 2లో

# ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని వేమిరెడ్డి నివాసం టీడీపీ కార్యకర్తలతో కోలాహాలంగా వుంది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి శుభాకాంక్షలు చెప్పేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు వీపీఆర్ నివాసానికి తరలి వస్తున్నారు. శాలువాలు పుష్ప గుచ్ఛాలతో సన్మానించి తమ అభిమానం చాటుకుంటున్నారు. ఇందుకూరుపేట మండల టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో చింతోపు సర్పంచ్ విజయ రాఘవ రెడ్డి, మాజీ సర్పంచ్ కెఆర్ రెడ్డి తదితరులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కులమతాలకతీతంగా అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసుకోండి



*(మొదటి పేజీ తరువాయి)*

రాబోయే రోజుల్లో ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో మరిన్ని పార్కులు అభివృద్ధి చేస్తామని, ప్రజలకు కావాల్సిన అన్ని వసతులతో పార్కులు అభివృద్ధి చేస్తామన్నారు. పదికాలాలపాటు ఈ పార్కులు ప్రజలకు ఉపయోగపడాలంటే స్థానికుల భాగస్వామ్యం అవసరం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు మొగరాల సురేష్, గుదేటి చెంచయ్య, మమతా రెడ్డి, భీమయ్య, అస్లాం, జిలాని, వెంకయ్య యాదవ్, గీతా కృష్ణ, పావళ్ల ప్రసాద్, నాగేశ్వరావు, దిలీప్, వినుకోటి మధు, ఆది శేషయ్య, రవి కుమార్, సుధాకర్, నవీన్ రెడ్డి, భాస్కర్, సల్మాన్ ఖాన్, ఖాదర్, మల్లి, బి.మల్లి, షాజహాన్, అబ్దుల్లా, జహీర్, దావూద్, సురేష్ రెడ్డి, నాగేంద్ర, మస్తాన్ వల్లి, సల్మాన్, ఫరూక్, జయరాం, యాకుబ్, హుస్సేన్, అబ్దుల్ రజాక్, గౌస్ బాషా, ముజీర్, చోటు, షఫీ, ఖాదర్, సికిందర్, వాజిద్, ముస్తాక్, మౌలాలీ, గౌస్ మొహిద్దీన్, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లక్ష్యాలను మరింత విస్తృతంమే లక్ష్యం

▶ నగర అధ్యక్షులుగా గౌడ పేరు చిట్టిబాబు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** 100 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ లక్ష్యాలను ప్రజలకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కృషి చేస్తానని నగర అధ్యక్షుడు గౌడ్ పేరు చిట్టిబాబు తెలిపారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కే సి వేణుగోపాల్ తిరుపతి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడుగా గౌడ పేరు చిట్టిబాబును నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు మాట్లాడుతూ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి సూచనలు మేరకు బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతానికి శక్తివంతం లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. పార్టీ నాయకులను కార్యకర్తల అందరి సహాయ సహకారాల సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి తనవంతుగా పోరాటం చేసి వాటిని పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. నగర అధ్యక్షుడుగా తనకు అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, జాతీయ నాయకురాలు సోనియా గాంధీ, జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ఏసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డికి తనకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

### శ్రీకాళహస్తి నియోజకవర్గంలో..

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శనివారం వినాయక చవితి ఉత్సవాలుఘనంగా నిర్వహించారు. తొట్టంబేడు, ఏర్పేడు శ్రీకాళహస్తి రూరల్ శ్రీకాళహస్తి పట్టణంలో సంబంధిత వినాయక మండపాలు కమిటీలు ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. బిజెపి నేత కోలా ఆనంద్. జనసేన పార్టీ ఇన్చార్జి కోట వినుత చంద్రబాబు. ఇతర పార్టీలు నాయకులు ఉత్సవాలలో పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పట్టణం హౌసింగ్ బోర్డ్ 28 వార్డులో శనివారం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వినాయక చవితి ఉత్సవాలకు ఇతర ప్రాంతాలలో ఉన్న స్థానికులు వినాయక చవితి ఉత్సవాలకు హాజరై ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాలలో యువకులు, పిల్లలు, పెద్దవారు సైతం కేరింతలతో ఆటపాటలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అన్నదానం నిర్వహించారు. అనంతరం యువకులు ప్రతి సంవత్సరం లాగే ఉట్టి కొట్టి వినాయక చవితి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో తిరుపతి పార్లమెంట్ బిసి విభాగం కార్యనిర్వహక కార్యదర్శి అత్తిరాల భాస్కర్ గౌడ్,పేట శేఖర్, రవిశంకర్ కచ్చి పేట, సునీల్, కార్తీక్, గోవింద్, మహేష్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ వార్షికోత్సవం

*(మొదటి పేజీ తరువాయి)*

డాక్టర్ బింధు మీనన్ ఆధ్వర్యంలో నెల్లూరు రామ్మూర్తినగర్‌లోని వారి కార్యాలయంలో వార్షికోత్సవ సభను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఫౌండేషన్ సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య భద్రత విషయంలో ఫౌండేషన్ పేరుతో డాక్టర్ బింధు మీనన్ చేస్తున్న సేవలను కలెక్టర్ కొనియాడారు. డాక్టర్ బింధు మీనన్‌ను ఇతర వైద్యులు కూడా ఆదర్శంగా తీసుకుని సొంత లాభం కొంత వదులుకొని, పొరుగు వారికి సాయపడేలా ముందుకు సాగాలన్నారు. ఆమె చేస్తున్న ఉచిత వైద్య సేవలే ఆమెను అంతర్జాతీయ స్థాయిలో నెలబెట్టాయని ప్రశంసించారు. అనంతరం డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ బింధు మీనన్ మాట్లాడారు. నరాలకు సంభందించిన సమస్యలు, వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటూ నరాల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ గణనీయమైన పురోగతిని సాధించిందని చెప్పుకొచ్చారు. ప్రధానంగా నిరుపేదలకు వారు నివాసం ఉండే ప్రదేశంలోనే ఉచిత న్యూరాలజీ వైద్య సేవలను అందించడమే ధ్యేయంగా ఫౌండేషన్ పనిచేసిందని గుర్తు చేశారు. ఇప్పటి వరకూ గ్రామీణ ప్రాంతాల్లో 250 ఉచిత ఆరోగ్య శిభిరాలు, 248 అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని వివరించారు. ఎక్కడా లేని విధంగా న్యూరాలజీ ఆన్ వీల్స్ పేరుతో తనతో పాటూ నిపుణులైన ఇతర వైద్యులను కూడా నేరుగా రోగుల ఇంటి వద్దకే వెళ్లి ఉచితంగా వైద్య సేవలను అందించామని డాక్టర్ బింధు మీనన్ గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కూడా ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతే కాకుండా దేశంలో



ఎక్కడా లేని విధంగా స్ట్రోక్ ఎపిలెప్సీ, మైగ్రేన్ రోగుల కోసం న్యూరాలాజికల్ మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. నిరుపేద రోగులకు ఆరోగ్య భరోసాను ఇస్తూ డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ నిరంతరాయంగా ముందుకు సాగుతుందని వెల్లడించారు. న్యూరాలజీ సమస్యలు, రోగాలతో బాధపడే నిరుపేదలకు ఉచిత వైద్యం అందాలనే సంకల్పంతో తనను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ కేఎంఆర్ నంబియార్, వైస్ చైర్మన్ భార్గవి నంబియార్‌లకు డాక్టర్ బింధు మీనన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

### విఘ్నేశ్వరుడు ఆశీస్సులతో..

## ప్రజలు సుఖంగా జీవించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

బీజేపీ రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి, పి.నాగరాజా రెడ్డి రాఘవరెడ్డి, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు పిట్టి సత్య నాగేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు పి.సురేంద్రరెడ్డి, కేవీ.సుబ్రమణ్యం, పేటేటి భాస్కరరావు, ఆలిమిలి శ్రీహరి, బిఎస్ రంగరాజన్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.





# ఘనంగా ఉట్టిమహొత్సవం.. ఉత్సాహంగా పాల్గొన్న యువత



ఉత్సాహంగా ఉట్టికొడుతున్న చిన్నారి



ఉట్టిని ఊరేగిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు ఉట్టిమహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో దాదాపు 40 వినాయక విగ్రహాలను శనివారం ఏర్పాటుచేసి తొలిరోజు ప్రత్యేకపూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రెండవరోజు అన్ని విగ్రహాలవద్ద ఉట్టిని ఆయా ప్రాంతాల్లో ఉత్సవం నిర్వహించిన అనంతరం విగ్రహాల వద్ద ఉట్టిని వ్రేలాడదీసి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని అత్యంత ఆనందోత్సాహాలమధ్య కోలాహలంగా నిర్వహించారు. డప్పులవాయిద్యాలు, వసంతాలు పోసుకోవడం, అందరూ రంగులు చల్లుకోవడం, ఉట్టిని కొట్టడం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఉత్సవాల కమిటి ప్రతినిధులు, ఆయా ప్రాంతాల యువత, ప్రజలు ఉట్టిమహొత్సవాన్ని కోలాహలంగా నిర్వహించగా భక్తులు అధికంగా పాల్గని తిలకించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక ఉత్సవాల్లో భాగంగా రెండవరోజైన ఆదివారం ఉట్టిమహొత్సవాన్ని ఘనంగా ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండేలా డీఎస్పీ వేణుగోపాల్ పర్యవేక్షణలో సీఐ గంగాధరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ జిలానీ, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మూడవరోజైన సోమవారం గణేష్ నిమజ్జనోత్సవం నిర్వహించనున్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం..



**బోగోలు, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వదిన సందర్భంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని పూజించడం పర్యావరణాన్ని కాపాడుదామని రామస్వామి పాలెం సీనియర్ నాయకులు లేళ్ల పల్లి వెంకట కిషోర్ బాబు పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సహకారంతో శనివారం బోగోలు మండలం రామస్వామి పాలెం గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం నందు మట్టి వినాయక విగ్రహాలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొంత గాని శివకోటయ్య, దాన్యాసి శ్రీధర్, దార మాలకొండయ్య, లేళ్ల పల్లి వెంకట కిషోర్, గడ్డం చెన్నకేశవర్లు, లేళ్లపల్లి నాగేశ్వరరావులు గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను వాడటం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను వాడటం వల్ల సముద్రం, నదులు, చెరువులు, గుంటలలో నీరు కలుషితం కాకుండా ఉంటుందని, పర్యావరణాన్ని కాపాడిన వారు అవుతారని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా గ్రామస్తులకు అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# దేశం కోసం యువత బిజేపీలోకి రావాలి : కే.రాజేశ్వరి



**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** దేశ రాజకీయలోకి యువత రావాలి.. అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో యువత రాజకీయలోకి రావాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కంది కట్ల రాజేశ్వరి విజ్ఞప్తి చేశారు. నెల్లూరు బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొంటున్నారు. ఇంటింటికీ వెళ్లి బీజేపీలోకి రావాలని సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తున్నారు. సభ్యత్వ నమోదు ఒక మిస్డ్ కాల్ లేదా లేదా లింక్ ద్వారా వివరాలు నమోదు చేస్తే చాలు సభ్యత్వం వచ్చేస్తుందని పార్టీలో చేరే వారికీ అవగాహనా కల్పిస్తున్నారు.

## వినాయక చవితి రెండో రోజు అన్నదానం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం క్రిష్ణపాడు గ్రామ పంచాయతీలోని విఙ్ఞేశ్వర మండపం నందు ఆదివారం రెండో రోజు సాయంత్రం చేజర్ల మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం చేశారు. ముందుగా పూజారి సాయి శర్మ వారి కుటుంబ సభ్యులం దరికీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులందరూ గ్రామస్తులందరకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొన్నారు. వినాయక చవితికి అన్నదాన కార్యక్రమం చేపట్టిన చేజర్ల మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులకు విగ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అందరూ ఆశీర్వదించారు. వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న క్రిష్ణపాడు యూత్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు గ్రామస్తులు, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రేపు విఘ్నేశ్వరుని నిమజ్జనం కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## వాడవాడలా చవితి వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలతోపాటు ఉదయగిరి పట్టణంలో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఆదివారం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకొన్నారు. మండలంలోని గండిపాళెం, తిరుమలాపురం, అప్పసముదరం, బండగానిపల్లి, చెరువుపల్లి, శకునాలపల్లి, పుల్లాయపల్లి, కృష్ణంపల్లి తదితర గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేశారు. నిర్వాహకులు ఉట్టి మహొత్సవంతోపాటు భక్తుల కోసం అన్నదాన కార్య క్రమాలు ఏర్పాటు చేశారు.

# తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగింత



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కోడూరు బీచ్ వద్ద వేలంగిణీమాత తిరుణాల సందర్భంగా కృష్ణపట్నం సీఐ రవినాయక్ ఆధ్వర్యంలో శాంతిభద్రతలు పటిష్టంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీచ్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవడం తోపాటు 8 మంది ఎస్ఐలు ఒక స్పెషల్ ప్రొటెక్షన్ 50 మంది పోలీస్ బందోబస్తుతో పట్టిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆదివారం విధినిర్వహణలో చర్చి వద్ద తప్పిపోయిన నాయుడుపేటకు చెందిన మూడు సంవత్సరాల చిన్నారిని గుర్తించి కుటుంబీకులకు అప్పజెప్పడం జరిగింది. సీఐ చొరవను కుటుంబీకులు ప్రశంసించారు.

# మండపం రహదారిలో రోడ్డు ప్రమాదం

▶ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఇన్నోవా



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కాటేపల్లి, రహదారిపై శనివారం మండపం రోడ్డు సమీపంలో ఇన్నోవా కారు అతి వేగంతో ప్రయాణిస్తూ సాలిపేట వైపు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో కోడూరు పాతపాలెం చెందిన మత్స్యకారుడు కంజి లక్ష్మయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కుడి తొడ ఎముక భాగం బయటికి రావడంతో తీవ్ర రక్తస్రావం అయింది. చికిత్స నిమిత్తం అపోలో ఆసుపత్రికి తరలించారు. బంధువులు స్థానికుల ఫిర్యాదుతో మేరకు తోటపల్లి గూడూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఆత్మకూరులో ఘనంగా వాడవాడలా వినాయకచవితి వేడుకలు



విగ్రహం వద్దపూజల్లో పాల్గొన్న డీఎస్పీ, సీఐ, ఎస్ఐ తదితరులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** హిందువులందరికీ, తెలుగువారందరికీ అత్యంత ప్రీతిపాత్రమైన, ప్రాధాన్యతకలిగిన వినాయకచవితి పర్వదిన ఉత్సవాలకు శనివారం గ్రామగ్రామాన, వాడవాడలా శ్రీకారం చుట్టారు. ఎక్కడపడితే అక్కడ వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పురోహితుల వేదమంత్రాలతో ఉత్సవాలను ప్రారంభించారు. అందరూ విగ్రహాలను శుక్రవారం సాయంత్రానికే వాహనాల్లో తమ ప్రాంతాలకు తరలించారు. ప్రతిఏటా వినాయకచవితి ఉత్సవాలను అత్యంత ఘనంగా కోలాహలంగా జరుపుకోవడం తెల్సిందే. ఈదపా కూడా రెట్టింపు ఉత్సాహంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. పోలీసులనుండి అనుమతులు పొందిన ప్రకారం ఆత్మకూరు పట్టణంలో దాదాపు 38, ఆత్మకూరు మండలంలోని గ్రామాల్లో దాదాపు 40 విగ్రహాలను ఏర్పాటుచేశారు. ఆత్మకూరులో తయారుచేసిన విగ్రహాలు గతంలో మిగిలిపోతుండేవి ఈదపా పూర్తిగా అమ్ముడుపోయాయి. దుకాణాల వద్ద పూజాసామగ్రి కూడా ఏమాత్రం మిగలలేదు. ఆత్మకూరు పట్టణంలో పంటవీధి, చల్లావీధి, సత్రంసెంటర్, వైశ్యాబజార్, రజకవీధి, గిరిజనకాలనీ, నారాయణరావుపేట, అరుంధతీయవాడ, హరిజనవాడ, జగన్నాధరావుపేట, జె.ఆర్.పేట విస్తరణప్రాంతం, వీవర్స్‌కాలనీ, కొలగాని సత్రం, కాలేజిరోడ్డు, ఎల్ఆర్‌పల్లి, ఏసిఎస్ఆర్ కాలనీ, శివాలయంవీధి, మాడల్ ఎస్టీకాలనీ తదితర చోట్ల విగ్రహాలను ఏర్పాటుచేశారు. మండపాలు సిద్ధం చేసి విద్యుద్దీపాలతో అలంకరించి శనివారం విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు.

## ఎక్కడచూసినా కోలాహలం

మండలంలోని రామస్వామిపల్లి, మహిమలూరు, బసవరాజుపాళెం, దేపూరు, నువ్వురుపాడు, అశ్వనీపురం, నువ్వురుపాడు అరుంధతీయకాలనీ, నాగులపాడు, చెర్లోయడవల్లి, రావులకొల్లు, వాసిలి, వెన్నవాడ, గండ్లవేడు, పమిడిపాడు, బి.చిరువెళ్ళ, కరటంపాడు, ఆరవేడుజంగాలపల్లి, మురుగుళ్ళ, నల్లపురెడ్డిపల్లి, అప్పారావుపాళెం, బట్టేపాడు, కనుపూరుపల్లి తదితర గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటుచేశారు. శనివారం అన్నిచోట్ల ప్రత్యేక పూజలతో ఈ విగ్రహాలను ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించడంతోపాటు పలుచోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉట్టి మహోత్సవాలు నిర్వహించగా సోమవారం నిమజ్జనోత్సవాలు నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండేలా నియమావళిని తప్పకుండా పాటించేలా స్థానిక డిఎస్పి వేణుగోపాల్‌రావు పర్యవేక్షణలో సిఐ గంగాధరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ షేక్ జిలానీ తమ సిబ్బందితో అప్రమత్తంగా ఉంటూ పరిశీలిస్తున్నారు. స్థానిక కొలగాని సత్రం ప్రాంతంలో యువత ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేయగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, మంగళహారతులు తదితర కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో తుపాకుల శ్రీనివాసులు, జె.పెంచలతరుణ్, చెన్నకేశవులు, చారు హాసన్, టి.మోహన్, టి.సుధాకర్, దేవయ్య, ఎస్.మహేష్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు. జెఆర్‌పేట విస్తరణ ప్రాంతంలోని విగ్రహం వద్ద స్తానిక డీఎస్పీ వేణుగోపాలరావు, సిఐ గంగాధరరావు, ఎస్ఐ జిలానీబాషా, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి తదితర ప్రముఖులు పూజల్లో పాల్గొన్నారు. తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు పట్టణంలోని పలు విగ్రహాలవద్ద పూజల్లో పాల్గన్నారు. యువ పారిశ్రామికవేత్త, బిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి పలు విగ్రహాల వద్ద పూజల్లో పాల్గొన్నారు. పట్టణంలోని అన్ని పార్టీలకు చెందిన ప్రముఖులు పూజల్లో పాల్గొనగా భక్తులు విరివిగా హాజరయ్యారు. యువత రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈఉత్సవాల సందర్భంగా ఎక్కడచూసినా అత్యంత కోలా హలంగా బాణాసంచాల మోతలు, ప్రత్యేక పూలాలంకరణలతో పురోహితుల వేద మంత్రాలతో వైభవోపేతంగా ఉంది. ప్రజలందరూ ఈ ఉత్సవాల్లో పాల్గొనడంతోపాటు తమ ఇళ్ళలో వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చిన్నపాటి వినాయక విగ్రహాలను, అందుకు అవసరమైన పూజాసామగ్రిని, పూలు, పత్రి, పండ్లు తదితరాలతో ఇళ్ళలో వినాయకవ్రతపూజలు చేశారు. ఈ ఉత్సవాలు రెండేళ్ళ విరామానంతరం కావడంతో చిన్నాపెద్దాతేడా లేకుండా, యువత మరింత ఉత్సాహంగా అత్యంత కోలాహలంగా వినాయకచవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.



ఆత్మకూరులోని జెఆర్‌పేటలో ఏర్పాటుచేసిన వినాయకవిగ్రహం

# వినాయక చవితి సందర్భంగా పలు కార్యక్రమాలు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం యాదవపాలెంలో వినాయక చవితి సందర్భంగా రెండవ రోజు అత్యంత ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని బోగోలు రిటైర్డ్ రైల్వే అధికారి చిలకపాటి వెంకయ్య భవానమ్మ  అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కావలి పట్టణ అధ్యక్షుడు కుట్టు బోయిన బ్రహ్మానందం టీడీపీ బోగోలు ఇన్‌చార్జ్ చిలకపాటి వెంకటేశ్వర్లు నాగరాజు దేవరాల తిరుపతి శేషాద్రి, స్థానిక నేతలు భక్తులు పాల్గొన్నారు. అనంతరం రామాలయం దగ్గర, మహాలక్ష్మి గుడి దగ్గర విశ్రాంతి తీసుకునే దానికి 4బల్లలను ఏర్పాటు చేశారు. గతంలో కూడా సిమెంట్ బల్లలు ఆరు ఏర్పాటు చేశామని వినాయక చవితి సందర్భంగా 4బల్లలు ఏర్పాటు చేస్తున్నామని చిలకపాటి వెంకయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ.. అన్నదాన కార్యక్రమం చేయడం చాలా సంతోషకరమైన విషయమని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ ప్రాంతంలో పది బల్లలు ఏర్పాటు చేసిన వెంకయ్యకు అభినందనలు తెలియజేశారు.




## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం రేపూరు గ్రామంలో ఆదివారం తేజో సాయి సేవా సంస్థ వ్యవస్థాపకులు బోయిల్ల జనార్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నెల్లూరు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. గ్రామంలోని సాయిబాబా గుడి ప్రాంగణంలో నిర్వహించిన శిబిరంలో యువత స్వచ్ఛందంగా పాల్గొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల ఏర్పాటు ద్వారా వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని జనార్ధన్ రెడ్డి అన్నారు.

# వరద ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వరద ముంపుకు గురైన విజయవాడను పూర్వస్థితికి తెచ్చేందుకు ప్రత్యేక కార్మిక బృందాలతో పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను వేగవంతం చేస్తున్నామని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణల ఆదేశాల మేరకు విజయవాడలోని 61వ డివిజన్ శారదా స్కూల్ ప్రాంతం, శాంతి నగర్, ప్రశాంతి నగర్, వాంబే కాలనీ హెచ్ బ్లాక్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను కమిషనర్ నేతృత్వంలో ఆదివారం కొనసాగించారు. డివిజన్ పరిధిలో కేటాయించిన అన్ని ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టి, ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

## కృష్ణపట్నం సర్కిల్ సీఐగా రవి నాయక్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం సర్కిల్ సీఐగా రవి నాయక్ నియామకం కావడం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయన సీఐగా పదవి బాధ్యతలు చేపట్టారు. పోలీస్ శాఖ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఐ ఆదివారం మాట్లాడారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సమాజానికి మంచి చేయడమే తన ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. గణపతి ఉత్సవాల్లో ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఎవరైనా సరే ఫిర్యాదులు నేరుగా చేయవచ్చునని తెలియజేశారు.

# జనసేన ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ

▶ బొబ్బేపల్లి సురేష్ నాయుడు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఏడు సిద్ధాంతాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణ పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు వినాయక చవితి వేడుకలలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించండి. పసుపు ముద్దతో వినాయకుడిని తయారు చేసుకొని పూజించవచ్చు, పిండి ముద్దతో వినాయకుని తయారు చేసుకోవచ్చు, కూరగాయలతో, పండ్లతో, ఆకులతో మనం వినాయక ప్రతిమ చేసుకొని పూజించుకోవచ్చు. కాబట్టి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలందరు కూడా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని తయారు చేసుకొని మట్టి వినాయకులని పూజించండి. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అవుతారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొక్కసారి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, జన సైనికులకు, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, జనసేన పార్టీ సానుభూతిదారులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ వినాయకుని ఆశీస్సులు సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై ఉంటాయని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, వెంకటాచల మండలం నాయకులు శ్రీహరి, పొదలకూరు మండల నాయకులు యనమల మధు, నారదాసు రవి, మందపల్లి ప్రవీణ్ మనోజ్ కుమార్ బండి కొమ్ముల ప్రసాద్ కార్తీక్ శశి వంశీ కేసీఆర్ బీజేపీ నాయకులు అయోధ్య రామయ్య, టీడీపీ నాయకులు సుగుణ, జమీర్ తదితరులు పాల్గొన్నారు.


# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కొండ్రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 25వ డివిజన్ బుజబుజ నెల్లూరులో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమాన్ని నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోటేశ్వర్ రెడ్డి తదితరులు ప్రారంభించారు. వినాయక చవితి సందర్భంగా ఏపీలగుంట మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొని భోజనాలు వడ్డించారు. అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరికీ విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ వైసిపి ఇన్‌చార్జ్ షేక్ నవాబ్ జాన్, మాజీ ఎంపీటీసీ షేక్ ఖాదర్ బాషా, జహీద్, పొడమేకల శ్రీహరి, కృష్ణం రాజు, వసంత, లావణ్య, మాధవి, శ్రవణ్, బద్రుల్ల, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు





**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండుగను ఆయా గ్రామ ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని పలు సెంటర్లలో వినాయక విగ్రహాలను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే పలు వినాయక విగ్రహాల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఏఎస్పేట లోని వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా విద్యుత్ దీపాలంకరణలో చేశారు. పూజారులు వినాయకుని విగ్రహాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కావలి ఎడవల్లిలోని బీసీ కాలనీలో గౌడ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి వేడుకల్లో ఆ గ్రామ జిల్లా టిడిపి మాజీ యువత అధ్యక్షులు ఏలూరు మాల్యాద్రి నాయుడు పాల్గొన్నారు.

# చిరమణలో రక్తదాన శిబిరం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** వినాయకచవితి సందర్భంగా ఏఎస్పేట మండలంలోని చిరమణ గ్రామంలోని తూర్పు వీధి యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ టీడీపీ నాయకులు కాటంరెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సరానికి ఒకసారైనా రక్తదానం అందించాలని సూచించారు. రక్తదానం అందజేస్తే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. రక్తదానం వల్ల మరొక ప్రాణాన్ని కాపాడినట్లు ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యూ లైఫ్ ఆధ్వర్యంలో రక్తదాన యూనిట్లను సేకరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు వీధి యూత్ నాయకులు యువత ముందుకు వచ్చి రక్తాన్ని అందజేశారు.

# గణపతికి ప్రత్యేక పూజలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవం గ్రామపంచాయతీ లింగాయి పాలెం గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా ప్రతిష్ట చేయబడిన గణపతికి రెండో రోజు ఆదివారం సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగి నాయి. ఈ సందర్భంగా గణపతి భక్తులైన ఉభయ కర్తలుగా వ్యవహరించిన మేకల శివశంకర్, లక్ష్మి దంపతులు కుటుంబ పెద్దలు మేకల లక్ష్మమ్మతో కలిసి వినాయకుడికి పూజా కార్యక్రమం చేశారు. ప్రత్యేక పుష్పాలంకరణతో గణపతిని అలంకరించారు. వేద మంత్రాల మధ్య గణపతికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక లేకుండా ఇతర భక్తులు కూడా విచ్చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యక్రమాలకు హాజరై తీర్థ ప్రసాదాలు పొందారు. భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్ననాథుడా.. చల్లగా చూడయ్యా..



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** దండాలయ్యా ఉండ్రాళ్లయ్యా.. దయుంచయ్యా దేవా.. అంటూ విఘ్నాలు తొలగించే విఘ్ననాథుడిని భక్తులు మొక్కుకున్నారు. ఈ సందర్భంగా వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన వరికుంటపాడు రజక వీధిలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి ఆదివారం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి భక్తులు కాయ కర్పూరం అందజేశారు.

# గడ్డివాము దగ్ధం.. 75వేల నష్టం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం పాతదేవర పల్లిలో శనివారం రాత్రి తారాజువ్వ పడి గడ్డివాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన చింతమరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, అతని సోదరునికి సంబంధించిన 13 ఎకరాలకు చెందిన గడ్డి కాలి బూడిదయింది. వినాయక చవితి ఏర్పాట్లలో భాగంగా బాణాసంచా కాలుస్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. సుమారు 75వేల రూపాయల నష్టం వాటిల్లిందని రైతులను ఆదుకోవాలని సర్వత్ర కోరుతున్నారు.

# ఘనంగా చవితి ఉత్సవాలు..



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పుట్టాయగుంట వీధిలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. పుట్టాయిగుంట యూత్ రామిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రీకాంత్, గురువారెడ్డి, ధనుంజయ నాయుడు, గోపి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ వీధిలో గత 26 సంవత్సరాలుగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి సంబరాలు జరుపుతున్నారు. ప్రతి ఏటా ఎక్కడా లేని విధంగా నూతన ఆకృతులతో వినాయక స్వామి విగ్రహాలను ఏర్పాటు చేయడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది కలియుగ వెంకటేశ్వర స్వామి పుట్టలో ఉండి గోమాత క్షీరం తాగిన రీతిలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. గోమాత కింద పుట్టలో వినాయక స్వామి పాలు తాగుతూ భక్తులకు కనువిందు చేస్తున్నాడు. శనివారం సాయంత్రం అర్చకులు గోపి స్వామి సాయంకాల విశేష పూజలు నిర్వహించారు. పొదలకూరు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పట్టణానికి చెందిన కొండా సుబ్బరామి రెడ్డి నీలిమ దంపతులు వ్యవహరించారు.

# మట్టి వినాయక ప్రతిమలను పూజించాలి



**కుప్పం, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాల్సిన అవసరముందని డా. ఎ.మహేష్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ దేవుడి పేరుతో పర్యావరణం కలుషితం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో కుప్పం లయన్స్ క్లబ్ వారు మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కుప్పం ప్రజలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైసర్ డా.ఎ.మహేష్ మాట్లాడుతూ ప్యారిస్ ఆఫ్ ప్లాస్టర్‌తో తయారు చేసిన విగ్రహాలను కాకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించాలని తెలిపారు.ఈ మధ్య కాలంలో వినాయక చవితి ఉత్సవాలు ఎంతో వైభవంగా యువత నిర్వహిస్తున్నరాని కానీ అందువల్ల పర్యావరణానికి ఎంతగానో హాని కలిగిస్తున్నాయని తెలిపారు.కొంత మంది యువత ఈ మధ్య కాలంలో వీటిపై అవగాహన కల్పిస్తూ మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేస్తూ అవగాహన కల్పిస్తూ ఉన్నారు అని అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని మరింత మంది ముందుకు రావాలని ఆయన కోరారు. లయన్స్ క్లబ్ తరపున కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, టి.డి. పి ఇన్చార్జి పి.ఎస్.మునిరత్నంకు వినాయక ప్రతిమలను అందించి కుప్పం ప్రజలకు లయన్స్ క్లబ్ తరుపున ప్రతి ఒక్కరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోము, కార్యదర్శి సెంథిల్, పి.జి.సెల్వం, కోశాధికారి చరణ్, సభ్యులు సత్యేంద్రా శేఖర్, శివ, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, సుబ్రమణ్యం, లెనిన్, ధీరజ్, పలువురు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు



**తిరుపతి రూరల్. మేజర్ న్యూస్:** నాలో నేను రథసారధి (ఎన్ఎన్ఆర్) వెల్ఫేర్ అసోసియేషన్ ట్రావెల్స్ వ్యవస్థాపకులు నీరుగట్టు వెంకటరమణ , కార్యవర్గ సభ్యులతో శనివారం కలిసి తిరుపతి మున్సిపల్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన వినాయక చవితి పూజా కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలలో భాగంగా ట్రావెల్స్ యాజమాన్యాలు, డ్రైవర్స్ కలిసి సంయుక్తంగా వినాయక చవితి పండుగ చేసుకోవడం ఐక్యతకు చిహ్నం అని కొనియాడారు.డ్రైవర్స్ కు అలాగే వాహన యజమానులకు ఎదురయ్యే సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి ఆమ్ ఆద్మీ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలో నేను రథసారధి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ట్రావెల్స్ యజమానులు, డ్రైవర్ కార్మికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని కర్ణాటక రాష్ట్రం మాలూరు తాలూకా డి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు లక్కూర్ వెంకటేష్, బాబు, జూనియర్ గద్దర్ పిలుపునిచ్చారు. శనివారం పలమనేరు పట్టణంలోని జాతీయ మానవ హక్కుల సంఘం కార్యాలయంలో డి.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన రెండు రాష్ట్రాల ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు ,హత్యలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని ఘాటుగా విమర్శించారు. అనంతరం మానవ హక్కుల జిల్లా నాయకులు డి.వి .మునిరత్నం, కార్యదర్శి మణి, శివన్న, పార్థసారథి గుర్రం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గంలో మానవ హక్కుల తరపున చేస్తున్న పోరాటాలను చూసి ఆకర్షితులైన కర్ణాటక నాయకులు వచ్చి సంఘీభావం తెలిపి ఉమ్మడి పోరాటానికి కలిసి రావడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, ఆనంద, రమణ, సయ్యద్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న 786 రఫీ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మున్సిపల్ పరిధిలోని చంద్రబాబు నాయుడు కాలనీ, ఆర్మగం నగర్, ఎల్ఏసాగరం పెద్ద బీడీ కాలనీలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాలలో పాల్గొని అక్కడ యువకులతో, కమిటీ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాలు పాల్గొన్నా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, ఈ సందర్భంగా రఫీని అక్కడ కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, వెంకీ ఖాదర్బాషా, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ద్రౌపదీదేవి పట్టాభిషేకం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ ద్రౌపది దేవి సమేత శ్రీ ధర్మరాజుల దేవస్థానం నందు అంగరంగ వైభవంగా తిరుణాల నిర్వహణ అనంతరం శ్రీ ద్రౌపది దేవి అమ్మవారికి ఆదివారం సాయంత్రం ఘనంగా పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అశ్వ వాహనంపై అమ్మవారిని తిరువీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా రాచపాలెం వాస్తవ్యులు ప్రముఖ శల్య వైద్యులు ప్రకాష్ రాజు కుటుంబ సభ్యులు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం రాజనేని రామానాయుడు ట్రస్ట్



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చేడిమాల గ్రామంలో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయ వాడలోని వరద బాధితులకు పలు రకాలైన సరుకులు, వస్తు సామగ్రి అందజేశారు. ప్రతి నిత్యం ఎంతో మంది నిరుపేదలకు విద్య,వైద్యం,ఆరోగ్య అవసరాలను తీరుస్తూ వారి సంతోషాన్ని చూసి మురిసిపోయే చల్లటి మనసున్న మహారాజు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజనేని శ్రీనివాసుల నాయుడు.సంతోషం అనేది ధనంలో కాదు,పేదవారికి సాయం చేయడంలో ఉందని ప్రతి నిత్యం వారి సంతోషం కోసం పరితపించే గొప్ప వ్యక్తిత్వం కలిగి, పేదల పాలిట ప్రత్యక్ష దైవంగా చెప్పవచ్చు.స్వంత గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రంలోనే కాదు,ఇతర రాష్ట్రాల్లో కూడా రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిరస్థాయిగా నిలిచిపోయే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎనిమిది వందల కుటుంబాలకు,సుమారు పది లక్షల రూపాయల విలువచేసే 15 రకాల నిత్యావసర వస్తువులను, బెడ్ షీట్లను రెండు రోజులపాటు ఆయనే స్వయంగా ఇంటింటికి తిరిగి అందించిన రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడి సేవా తర్పణం ఆయనకే స్వంతం అని చెప్పవచ్చు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం, ప్రతి నిత్యం ఎంతోమంది నిరుపేదల విద్య, వైద్యం, ఆరోగ్య అవసరాలను తీరుస్తూ వారి సంతోషాన్ని చూసి మురిసిపోయే చల్లటి మనస్సు కలిగిన రాజనేని శ్రీనివాసులునాయుడు, విజయవాడలోని కొన్ని ప్రాంతాల్లో వరద కారణంగా జలమయమై బయటకు రాలేని పరిస్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రాజ నేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎనిమిది వందల కుటుంబాలకు,10 లక్షల రూపాయల విలువ చేసే 15 రకాల నిత్యావసరం సరుకులను, బెడ్ షీట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. విజయవాడలో ఈనెల 1వ తేదీ నుండి నాలుగు రోజులపాటు కురిసిన భారీ వర్షాల కారణంగా ఆ ప్రాంతంలో ఉన్న బుడమేరు పొంగడంతో స్థానిక ప్రాంతాలు జలమయమయ్యాయి. నేటితో వారం రోజులపాటు అక్కడ ప్రజలు నీటిలోనే ఉన్న పరిస్థితి నెలకొంది. తినడానికి తిండి, తాగడానికి నీరు లేని పరిస్థితుల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు, శిరీషాలు, విజయవాడకు చేరుకొని రెండు రోజులపాటు అక్కడే ఉండి వరద బాధితులకు అవసరమయ్యే ఎనిమిది వందల కుటుంబాలకు, సుమారు పది లక్షల రూపాయలు విలువచేసే, 15 రకాల నిత్యవసర వస్తువులను, బెడ్ షీట్లను నాలుగు ట్రాక్టర్ల ద్వారా వరద ప్రభావిత ప్రాంతాలైన చిట్టి నగర్, నున్న, కండ్రిగ, సింగ్ నగర్, భవానిపురం లోని ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడమే రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ యొక్క ముఖ్య లక్ష్యం అని, విజయవాడలో వరదల కారణంగా అనేక ప్రాంతాలు జలమయ మయ్యాయని, వారం రోజులపాటు వారు నీటిలోనే ఉంటూ తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నారని, వారిని ఆదుని, వారి ఆకలి తీర్చడం కోసమేకోసమే రాజనేని చేయూత కార్యక్రమంలో ద్వారా ప్రజలకు 15 రకాల నిత్యావసర సరుకులను అందజేయడం జరిగిందని, ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు మా ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రామయ్య నాయుడు, కంపెనీ సెక్రటరీ వై.వి రావు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌లో చవితి వేడుకలు..



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరకంబాడి మార్గంలోని వినాయక సాగర్లో వెలిసిన శ్రీసంకల్ప వరసిద్ది వినాయక స్వామి ఆలయంలో వినాయక చవితి వేడుకలు, కన్నుల పండుగ జరిగాయి. ఆలయ చైర్మన్ కొండే చెంగారెడ్డి, అర్చకులు సురేష్ స్వామి ఆధ్వర్యంలో ఉదయం నాలుగు గంటలకు స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు శాస్త్రప్రకంగా నిర్వహించి స్వామివారిని పట్టు వస్త్రాలు సుగంధ పరిమళ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి స్వామివారికి ఎంతో ఇష్టమైన లడ్డూలు, కుడుములు, పాయసం వడలు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయం ఎదుట అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు సురేష్ స్వామి, కమిటీ సభ్యులు గుండాల గోపీనాథ్ ,డిపి ఆనంద్, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మురళి, రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, వాసు, పనిభూషణ రెడ్డి పాల్గొన్నారు. సభ్యులను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు.. ఈ కార్యక్రమంలో శ్రావణ్, వెంకీ ఖాదర్బాషా, తదితరులు పాల్గొన్నారు.

# వెలివృత్తులు ఎన్ని ఉన్న కులవృత్తికి సాటి రాదు గువ్వల చెన్న



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వెలి వృత్తులు ఎన్ని ఉన్నా కులవృత్తికి సాటి రావు రా గువ్వల చెన్న "అన్న నానుడిని తూచా తప్పక నిరూపిస్తున్న ఓ విశ్రాంత పోలీసు అధికారి. కులవృత్తులు చారిత్రక గర్వంలో కలిసిపోతున్న నేటి కాలంలో రామచంద్రాపురం మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ ఆముదాల త్యాగరాజ శెట్టి తమ కులవృత్తి అయిన కుమ్మరి వృత్తిని వదిలిపెట్టకుండా తన కుటుంబ సభ్యులతో కలిసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా శనివారం మట్టితో వినాయక ప్రతిమలను చేసి అందరికీ అందించడం ఎంతో ప్రశంసనీయం. అన్నకు తగ్గ తమ్ముడిగా ఆయన తమ్ముడు అమర్ రాజా ఫ్యాక్టరీలో చిరుద్యోగి గా ఉంటూ తను కులవృత్తిని వదులుకోకుండా అన్నతో కలిసి తిరుపతి బైరాగి పట్టెడలో మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి అందరికీ అందిస్తూ ఆదర్శంగా నిలిచారు.త్యాగరాజ శెట్టి మట్టి వినాయక బొమ్మల తయారీలో తమ్ముడికి సహాయ సహకారాలు అందిస్తూ తమ శాలివాహన కులవృత్తిని అందరికీ ఆదర్శంగా నిలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పూర్వీకుల నుంచి కులవృత్తి చేసి జీవనం సాగించేవారమని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బాల గురవంబాబు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్ న్యూస్:** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు(డిసిసి)గా ఎన్నుకోబడిన బాల గురవం బాబు హర్షనీ యుడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరంజీవి, భాస్కర్,నాని, దాము,వెంకటేష్,వేలు రెడ్డి,తిరుమల,షణ్ముగం,మణి తదితరులు తిరుపతి కొనియాడారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..బాల గురవంబాబు చేస్తున్న సమాజ సేవను,అలాగే పార్టీ బలోపేతం కోసం చేస్తున్న కృషిని గుర్తించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధిష్ఠానం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరియు ఏపీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి లు పదవిని కట్టబెట్టారని కొనియాడారు. అనంతరం ఎన్నికైన తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని గజమాలతో వీరు సత్కరించారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బాల గురవంబాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ అధిష్ఠానం ఇచ్చిన పదవికి కళంకం రానివ్వకుండా బాధ్యతలు నెరవేరుస్తూ,కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్‌లో ప్రమాణం చేశారు.

# ఎస్ఐని కలిసిన టీడీపీ మండల నాయకులు




**ఓజిలి, మేజర్ న్యూస్:** నూతనంగా విధుల్లో చేరిన ఓజిలి ఎస్ఐ కె. స్వప్నని తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటమడుగు కార్తీక్ రాజు, ఆరిమేను పాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున రాజు ఆదివారం కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎస్ఐని శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు.పేదవారికి, సామాన్య ప్రజలకు పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అప్పుడే పోలీసు వ్యవస్థ మీద ప్రజలకు గౌరవం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి మహోత్సవాలు






## ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన బండలాగు పోటీలు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** తజలదంకి గ్రామంలో ఘనంగా వినాయక చవితి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందలో భాగంగా ఎడ్ల బండలాగుడు బల ప్రదర్శన కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగినది. ఈ కార్యక్రమంకు మండలం నలుమూలల నుండి ప్రజలు పాల్గొన్నారు. ఎడ్ల బండలాగుడు బలప్రదర్శనలో పొడుగుపాడుకి చెందిన హేమంత్ రెడ్డి ఎడ్లు 4882 అడుగులు మొదటి బహుమతి పొందాయి. హేమంత్ రెడ్డిని ఉత్సవ కమిటీ శివాలయం యూత్ సభ్యులు సత్కరించి అనంతరం మొదటి బహుమతి మొత్తాన్ని దండా బ్రదర్స్ 20వేల రూపాయలు అందజేశారు. అలాగే రెండవ బహుమతి జొన్నవాడ గ్రామానికి చెందిన అంకయ్య 4862 అడుగులు లాగాయి. వీరికి లక్ష్మీ నరసింహ బ్రిక్స్ పులుగుంట మహేందర్ రెడ్డి 15వేల రూపాయలు బహుమతి అందజేశారు. 3వ ప్రైజ్ దామర మడుగుకి చెందిన దువ్వూరి శైలజా రెడ్డి ఎడ్లు 4530 అడుగులు లాగాయి. వీరికి పులుగుంట మారుతి రెడ్డి 10వేల రూపాయలు బహుమతి అందజేశారు. 4వ ప్రైజ్ గోగులపల్లికి చెందిన కృష్ణ తేజ ఎడ్లు 4500 అడుగుల లాగాయి. వీరికి శివాలయం యూత్ కమిటీ సభ్యులు 7000 రూపాయలను అందజేశారు. 5వ ప్రైజ్ చౌదరి పాలెం గ్రామానికి చెందిన బాలంరెడ్డి గోవిందరెడ్డి ఎడ్లు 4382 అడుగులు లాగాయి. వీరికి 5వేల రూపాయలు వాకా మహాదేవ రెడ్డి అందజేశారు. పోటీల అనంతరం జలదంకి ఉత్సవ కమిటీ శివాలయం యూత్ సభ్యులు ఈ సంబరాలకు వచ్చేసిన ఎడ్ల యజమానులని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జలదంకి ఏఎస్ఐ హరిబాబు తన సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయుల సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

# దాతృత్వం చాటుకున్న శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన నలుగురు ముస్లిం కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యా అన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 10,000 వంతున మొత్తం 40 వేలు నగదును అందజేసి దాతృత్వం చాటుకున్నారు. గత కొన్ని నెలలుగా ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన ప్రజలకు, వారి కర్మకాండల ప్రక్రియ కోసం నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు చేస్తున్న 10,000 ఆర్థిక సహాయం కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలో నిర్విరామంగా కొనసాగుతుంది. శనివారం ఆత్మకూరు పట్టణంలో నిత్య అన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయమందించారు. 7వ వార్డు పరిధిలోని షేక్ షాదా బి, షేక్ హుస్సేన్ బి, షేక్ మహబూబ్ బాషా, 23 వార్డు పరిధిలోని షేక్ సాజిదా, ఇటీవల కాలంలో మృతి చెందారు. ఆయా కుటుంబాలను పరామర్శించిన కంచి పరమేశ్వరరెడ్డి 10వేల రూపాయల వంతున అందచేశారు. ఆయా కుటుంబ సభ్యులు పరమేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడుముల సుధాకర్ రెడ్డి, మల్లవరపు జయంద్ర ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 15న పిట్జీ టాలెంట్ రివార్డు ఎగ్జామ్

- రూ.600కోట్లు రివార్డులు, రూ.16కోట్లు నగదు బహుమతులు
- వివరాలను వెల్లడించిన కళాశాల డైరెక్టర్ రమేష్ బాబు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించేందుకు ఈ నెల 15, వచ్చే నెల 6వ తేదీన రెండు పర్యాయాలు పిట్జీ టాలెంట్ రివార్డు ఎగ్జామ్ నిర్వహిస్తున్నట్లు పిట్జీ కళాశాల విజయవాడ డైరెక్టర్ పిన్నెపు రమేష్ బాబు తెలిపారు. నగరంలోని ఓ ప్రముఖ హోటల్లో ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థ పిట్జీ ఆధ్వర్యంలో గత 20సంవత్సరాలుగా ఈ టాలెంట్ ఎగ్జామ్‌ను దేశంలోను, రాష్ట్రంలోను వివిధ జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షా ద్వారా ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారో ఎలా మెరుగుపరచాలో మేమిచ్చే ఫలితాలు, అనలిటిక్స్ ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.600కోట్లు స్కాలర్ షిప్స్, రూ.16కోట్లు నగదు బహుమతి అందించబోతున్నామని ప్రకటించారు. ఐఐటీ, జేఈఈలో మంచి ప్రతిభావంతులై ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులకు ఉచిత విద్యను అందిస్తామని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో వివిధ విద్యా సంస్థలతో కలిసి మూడు భాగాలుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. పలు విద్యా సంస్థలకు సర్వ్యూలం పైన శిక్షణ ఇవ్వబోతున్నామని చెప్పారు. ఈ కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వేమిరెడ్డికి సీఎం అభినందనలు

- కోటి విరాళం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు
- మీ ఉదార సహకారానికి హృదయపూర్వక అభినందనలు
- ఈ మేరకు ప్రత్యేక లేఖ విడుదల చేసిన సీఎం చంద్రబాబు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మనసున్న దాత, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఇటీవల భారీ వరదలతో అతలాకుతలమై అల్లాడుతున్న బాధితుల సహాయార్థం కోటి రూపాయల విరాళం అందించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి కోటి రూపాయలు చెక్కును అందించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సీఎం నారా చంద్రబాబు నాయుడు విరాళం అందించిన వేమిరెడ్డిని అభినం దిస్తూ ప్రత్యేక లేఖను విడుదల చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందిం చిన సహాయం రాష్ట్ర పునరుద్ధరణకు ముఖ్యంగా వరద బాధితులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి సహాయనిధికి మీరు అందించిన ఉదార సహకారాన్ని నేను హృదయపూర్వకంగా అభినంది స్తున్నాను. కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా ప్రజలు భారీ వరదలతో తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో మీరు అందించిన విరాళం బాధితులకు ఉపయోగపడుతుందని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. వరదల వల్ల కలిగిన బాధను తగ్గించడానికి మీ మద్దతును అందించినందుకు నేను మరోసారి మీకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను' అంటూ లేఖలో పేర్కొన్నారు.

# మూలవర్లకు అభిషేకం తిరుప్పావడ సేవ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండపై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవ స్థానం నందు ఆదివారం స్వాతి నక్షత్రం సంధర్భంగా మూలవర్లకు అబి షేకం, తిరుప్పావడ సేవ కార్యక్రమాలు ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు ఆధ్వర్యంలో వేదం పండితుల మంత్రోచ్చారణ మధ్య వైబవంగా జరిగాయి. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదంలు స్వీకరించారు. ఆలయ ఇన్‌చార్జ్ కార్య నిర్వహణాధికారి ఎం.సుదీర్, అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు మన్నేటి చేయూత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాళెం, తిరుమలాపురం పంచాయతీలతోపాటు ఉదయగిరి పట్టణంలో వినాయకచవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి చేయూతనందించారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని గం గిరెడ్డిపల్లి గ్రామంలోని తన నివాసంలో ఫౌండేషన్ సభ్యులచే ఆయా పంచాయతీల్లో ఉత్సవ కమిటీలకు విగ్రహాల ఏర్పాటుకు రూ.5 నుంచి రూ.10వేలు. పట్టణంలోని యాదవపాళెంలో అన్నదాన కార్యక్రమానికి రూ.25 వేలు చొప్పున సుమారు రూ.1.50 లక్షలను అందించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు గాజుల రంతుజానీ, భోగ్యం శ్రీనివాసులు, ఆర్షద్, బాబు, లక్ష్మయ్య, రామయ్య. మస్తాన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.